దీపావళి కథల పోటీలో
పాఠకుల నిర్ణయానికై ఎంపిక చేసిన కథ

# ప్రాణం ఖరీదు




ఆస్పత్రి మెట్లెక్కుతున్నప్పుడే ప్రాణం విలువ తెలిసి వస్తుంది.

ఎక్కే వూపిరి, దిగే వూపిరి.

మధ్యలో తెగే శ్వాస.

జీవుడు దారి తప్పుతాడేమో అన్న ఆందోళన వొకవైపు గుండెల్ని తోడేస్తుంటే, మరోవైపు డాక్టర్‌బాబు నాడి పట్టుకోడానికి ఎంతకు తూగుతాడో అన్న సంశయం.

ఒకదాని వెనుక వొకటిగా సందేహాల మెట్లు.

ఆపరేషన్ అవసరం కావచ్చు!

అంతకంటే ముందు అవసరం వున్నా, లేకున్నా అన్ని టెస్టులూ చేయించాల్సి రావచ్చు.

ఎక్స్‌రేనో, స్కానింగో తప్పనిసరి కావచ్చు.

రక్తదాతల అవసరం యేర్పడవచ్చు!

ఒక్కో ఆలోచన మెదులుతున్న కొద్దీ ప్రాణం విలువ పెరిగిపోతుంది.

ప్రాణాన్ని కాపాడే ధర పెరిగిపోతుంటుంది.

సెనెక్స్ విలువల్లా ప్రాణాలధర పెరిగే కొద్దీ గుండె దడదడలాడ్డం ఎక్కువైపోతుంది.

కాని, కానిస్టేబుల్ శ్రీనివాసులు గుండె మాత్రం యథాప్రకారం మామూలుగానే వుంది. ఎలాంటి దడలేదు. ప్రాణం వుంటుందో, పోతుందో అన్న భయం లేదు. ఎలాంటి ఆందోళనా లేదు. మొట్టమొదటి కేసుని హాస్పిటల్‌కి తీసుకొచ్చినప్పుడు మాత్రం వణుకు పుట్టిన మాట నిజమే. లారీ కింద పడ్డ వృద్ధుడు ఆస్పత్రికి తీసుకొచ్చిందాకా మూల్గుతూ, ముక్కుతూ కాళ్ళుచేతులూ కొట్టుకుంటూ వుంటే, ఆ స్థానంలో తన తండ్రి గుర్తుకొచ్చాడు. రేపు యిలాంటి ఆపద తన తండ్రికి రాదన్న గ్యారంటీ లేదన్న ఆలోచన మనసుని కలచి వేసింది. రెండోసారి బస్సు యాక్సిడెంట్లో గాయపడ్డ పిల్లా జెల్లని, ఆడవాళ్లని ఆస్పత్రికి తరలిస్తున్నప్పుడు "అయ్యో! దేవుడా! అన్పించింది.

తర్వాతర్వాత అలవాటు పడిపోయాడు శ్రీనివాసులు. ఇప్పుడే యాక్సిడెంట్ తన గుండెలో చెయ్యెట్టి కెలకడం లేదు. యాక్సిడెంట్ తాలూకు వ్యక్తి బంధుగణం పెట్టే శోకాలు అతడి అంతరంగాన్నే మాత్రం స్పర్శించడం లేదు. క్రమంగా డ్యూటీపూర్తిగా యాంత్రికమైపోయింది.

తెగిన అవయవాలు, వోడుతున్న రక్తం, ఎర్రని పచ్చిగాయాలూ, నాభిలోంచి తన్నుకొచ్చే మూల్గులూ అన్నీ శ్రీనివాసులు కానిస్టేబులు జీవితంలో రోజూ యెదురయ్యే సరికొత్త పాత సంఘటనలైపోయాయి.

ఇవాళ్టి సంఘటన కూడ అంతే. అతి సాధారణమైంది. గుండెనెవరో గుండుసూదితో గుచ్చుతున్నట్లు మాత్రం ఉంది. మమకారం మంచుకొండ కింద యెవరో సన్నటి మంట పెట్టినట్టుంది. ఆ కుర్రాణ్ణి ఆటోలోంచి దించుతున్నప్పుడు చేతులు సన్నగా ఒణికాయి.

"సార్! జాగ్రత్త పడిపోగలడు...."

కుర్రాడి కాళ్లని పట్టుకొన్న ఆటో డ్రైవర్ హెచ్చరించాడు.

నిండా పదహారేళ్ల కుర్రాడు.

చెంపల్లో యిప్పుడిప్పుడే పాలఛాయ రంగు మారుతూ, నూనూగు మీసాలు మొలుస్తున్నాయ్.

నేను సరిగ్గానే పట్టుకున్నాను. కుర్రాడి వాళ్లే వొణుకుతున్నట్టుంది. తలకి తగిలిన దెబ్బ కదా. నరాలు చితికుండొచ్చు'' అన్నాడు. తన చేతుల పట్టుమరింత బిగిస్తూ.

ఇద్దరూ కుర్రాణ్ణి క్యాజువాలిటీకి చేర్చారు. తన పోలీసు బుద్ధిని వక్కనబెట్టి వంద రూపాయల నోటుయివ్వబోయాడు ఆటో డ్రైవర్‌కి.

"వద్దుసార్! నా తమ్ముడి వయసుంటుంది. తమ్ముడి కోసం చేశాననుకుంటాను'' ఆటోడ్రైవర్ అన్న మాటలకి మమత తేనెతుట్టె కదలించినట్లైంది శ్రీనివాసులకి.

ఆటో డ్రైవర్‌కి తమ్ముడి వయసు. తనదాకా వస్తే తన కొడుకు వయసు. కొడుక్కి జీవితంలో ఎన్నడూ మోటార్ బైక్ కొనివ్వకూడదని నిర్ణయించుకున్నాడు ఆ క్షణమే. ఆ వయసుకి వేగమే తెలుసు. నిదానం వాళ్ళు అసహ్యించుకునే పరమ శత్రువు. వాళ్లవన్నీ చిటికెల రాజకీయాలే. ఆ వేగమే యిప్పుడు కుర్రాడి ప్రాణాలమీదకొచ్చింది. హైవేలో పద్దెనిమిది చక్రాల ట్రైలర్‌ని గుద్దేశాడు. అదీ యెనభై కిలోమీటర్ల వేగంతో. తల బంపర్‌ని గుద్దుకుంది. కపాలం పగిలే వుంటుంది. రక్తం ముద్దలో యేదీ అర్థం కావడం లేదు. నిజానికైతే స్టేషన్‌కి ఫోన్ చేసి, షరాలన్నీ పూర్తిచేసి ఆస్పత్రికి తరలించాలి. కాని ఆ కుర్రాడి లేత వయసు గుండెల్లో జాలి రేపింది.

ఎలాగైనా బతికించాలనిపించింది. అందువల్లే అందిన ఆటోలో ఆస్పత్రికి తీసుకొచ్చాడు.

కార్పొరేట్ ఆస్పత్రులు పరాయి తల్లులైతే, ప్రభుత్వ ఆస్పత్రులు సవతి తల్లుల్లాంటివి.

సవతి తల్లి వాళ్లో వడుకోబెట్టి వచ్చాడు. పదహారేళ్ల ఆ కుర్రాణ్ణి శ్రీనివాసులు.

ఎందుకో మనసు చేతులెత్తి ప్రార్థించింది. దేవుడా! యే తల్లి గర్భానికీ యే తండ్రి హృదయానికీ నిప్పు పెట్టకు తండ్రీ! ఆ పిల్లాణ్ణి బ్రతికించు...." అని.

ఒక్కసారి గుండె లయ తప్పింది.

పై ప్రాణాలు పైనే ఎగిరిపోయినట్లనిపించింది. జీవితమంటే ఏమిటో అర్థం చేసుకునే వయసు రావడానికి ముందే ఆ కుర్రాడు చనిపోయాడు.

కాదు... చనిపోలేదు.

చంపబడ్డాడు.

న్యూరో సర్జన్ నిర్లక్ష్యం ఒక పదహారేళ్ల పచ్చని ప్రాయాన్ని బలితీసుకుంది.

కానిస్టేబుల్ శ్రీనివాసులు చలించిపోయాడు.

తన అదుపు తప్పి చివ్వున కళ్లలో కన్నీళ్లు తన్నుకొచ్చాయి.

ఏ తల్లి కన్న బిడ్డో ... జేబుల్లో రక్తంతో తడిసిన ఐదు వంద నోట్లు తప్ప మరే ఆధారం



శరత్ సాహితీ కళా స్రవంతి ఆధ్వర్యంలో, కరీంనగర్‌లో 9-9-2007 నాడు 'కాళోజీ జయంతి' సభలో ప్రసంగిస్తున్న ప్రముఖ కవి సబ్బని లక్ష్మీనారాయణ. వేదికపై దేవి యాదగిరి, సంకపల్లి నాగేంద్రశర్మ, దూడం అశోక్, కొండ్ల రామచంద్రం ఉన్నారు.

దొరకలేదు. బైకు కూడా యింకా రిజిస్ట్రేషన్ చేయలేదు.

నేమ్ ప్లేటు పైన "ఫర్ రిజిస్ట్రేషన్" అన్న స్లిప్పు తగిలించి వుంది. స్పృహలో కొస్తే ముందుగా కన్నవాళ్ల వివరాలు తెలుసుకొని వాళ్లకి కబుర్లుచేయాలనుకున్నాడు. ఈలోగా స్టేషన్ కెళ్లి, కేసు ఫైలు చేసి, కాగితాలు పట్టు కొచ్చాడు.

"ఎనిమిది సార్లు ఫోన్ చేశాం. డాక్టర్ చంద్రశేఖర్ గారు ఆపరేషన్ థియేటర్లోంచి బయటకే రాలేదన్నారు" అంది క్యాజువాలిటీలో వున్న నర్సు.

"ఆపరేషన్ థియేటర్లో వుంటే ఫోన్ చేయడమేంటి సిస్టర్" అనడిగాడు అర్థంగాక".

"ఇక్కడి ఆపరేషన్ థియేటర్లో కాదు, యూనివర్సల్ స్పెషాలిటీ హాస్పిటల్లో ప్రైవేట్ కేసు" చెప్తూ చెప్తూ నర్సు కళ్ళల్లోనూ నీళ్లొచ్చాయి.

"అదేంటి, డ్యూటీ అవర్స్‌లో చీఫ్ సర్జన్ ప్రైవేటు హాస్పిటల్లో ప్రైవేట్ కేసు అటెండ్ చేయడమేమిటి?" ఆశ్చర్యంగా ప్రశ్నించాడు.

"ఏంటేంటిసార్! డబ్బు. లగ్జరీగా బతకాలంటే డబ్బు కావాలి కదా". బిడ్డల్ని నారాయణలోనో, చైతన్యలోనో చదివించాలంటే డబ్బు కావాలి కదా. బర్మా టేకుతో అందంగా బంగ్లా కట్టుకోవాలంటే డబ్బు కావాలి కదా. కూతురికి అమెరికా సంబంధం, ఇల్లంతా సెంట్రల్ ఎ.సి. యేర్పాటు చేసుకోవాలన్నా డబ్బే ప్రదానం. మెర్సిడెస్ కార్లో హాస్పిటల్‌కి రావాలి. ఫియెసాలో క్లబ్బుకెళ్ళాలి. ఇంటర్ ఫస్టియర్ పాసైనందుకు కొడుక్కి బజాజ్ పల్సర్ బైక్ కొని పెట్టాలంటే డబ్బు కావాలి కదా. డ్యూటీ ఎవడి క్కావాలి. డబ్బు కావాలి..." అంటూ బోరున యేడ్చేసింది నర్సు.

అదిరిపడ్డాడు శ్రీనివాసులు.

"ఏంటి సిస్టర్! మీరు చెప్తున్నది?" వొణికే స్వరంతో అడిగాడు.

"అవున్సార్! మీరు క్యాజువాలిటీలో అడ్మిట్ చేసిన కేసు డాక్టర్ చంద్రశేఖర్ గారి అబ్బాయే. కార్పొరేట్ హాస్పిటల్లో డాక్టర్ గారు ఆపరేషన్ చేసి వచ్చేసరికి ఆ అబ్బాయి ప్రాణాలు పోయాయి...."

ఆ తర్వాత నర్సు చెప్తున్నదేంటో కానిస్టేబుల్ శ్రీనివాసులుకి విన్పించటం లేదు. అతడి కళ్ల ముందు పద్దెనిమిది టైర్ల ట్రైలర్ని గుద్దుకొని రక్తం మడుగులో విలవిలా కొట్టు కొంటున్న పదహారేళ్ల కుర్రాడే కన్పిస్తున్నాడు.

ఆ కుర్రాడు తన కొడుకు కాకపోయినా, తండ్రి హృదయం తల్లడిల్లుతూనే వుంది!

**'అణువు' శీర్షికకు**
**మినీ కవితలు**
**పంపండి**

అశోక్ కుమార్,
305, ప్రగతి టవర్స్, మారుతీనగర్,
విజయవాడ-520 004.
సెల్ : 98485 04649

# ఆవకాయ

ఆవకాయకు భయము పడియెడు
పిరికిపందల దేశమొక్కటి
కందిపొడెముకు వెరగుపడియెడు
వెర్రివెధవల దేశమొక్కటి
భూమికడుగున ఆవలొడ్డున
కలదు కలదని తెలియవచ్చెను

భూతలమ్మున స్వర్గమైనను
బ్రతుకు తెరువుకు దారిలేకను
భరతదేశపు పౌరులందరు
పిరికి దేశం వలస వెళ్ళిరి
చూడనింతటి పిరికి దేశం
భూమియందొక గ్రామమనుచును
గ్రామమంతయు మాదుబ్యాంకులో
కుదువబెట్టుదు పైకమిత్తుము
అనుచు చెప్పగ ధైర్యవంతుల
లోకమంతయు వెర్రిదాయెను
మానప్రాణములప్పజెప్పుచు
పైకమాశకు లొంగిపోయెను

పిరికి వానికి లొంగిపోయిన
ధైర్యవంతుకు జీవమెందుకు?
మృత్యుసమ్ముడై బ్రతుకువానికి
ఆవకాయల రుచులు ఎందుకు?

– వరిగొండ కాంతారావు


కలర్ షాపీ
కోరమండల్ పెయింట్స్
ఎక్స్‌క్లూసివ్ షోరూమ్

విజయదశమి
శుభాకాంక్షలు



శ్రీ సారథి పెయింట్స్

33-21-7, ఆంధ్రబ్యాంకు దగ్గర
ఏలూరు రోడ్డు, సీతారాంపురం, విజయవాడ - 4.

✆ 2432344